విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల మంగళవారం 17 సెప్టెంబర్ 2024 పేజీలు : 5 వెల : 2.00


## డొనాల్డ్ ట్రంప్‌పై మరోసారి కాల్పుల కలకలం




**మన వార్త** అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ టార్గెట్?గా మరోసారి కాల్పులు జరిగాయి. ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్ బీచ్?లోని గోల్ఫ్ కోర్ట్?లో ట్రంప్ గోల్ఫ్ ఆడుకుంటున్న సమయంలో ఓ దుండగుడు ఏకే–47 రైఫిల్ తో కాల్పులు జరిపేందుకు యత్నించాడు. ట్రంప్ ను కాల్చేందుకు దుండగుడు ప్రయత్నించినట్లు అమెరికా సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు తెలిపారు. సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు వెంటనే అలర్ట్ అయి దుండగుడిపై కాల్పులు జరపడంతో ట్రంప్ సురక్షితంగా బయటపడ్డారు. కాల్పులు జరిపిన వ్యక్తి ఎస్ యూవీలో పారిపోయేందుకు ప్రయత్నించాడు. ఎట్టకేలకు పోలీసులు అతనిని అదుపులోకి తీసుకున్నారు. ట్రంప్?పై కాల్పులు జరపడానికి కారణమేంటనే విషయంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. నిందితుడు పక్కా ప్లాన్ ప్రకారం ట్రంప్ పై కాల్పులు జరపాలని డిసైడ్ అయినట్లు అతని దగ్గర ఉన్న గోప్రో కెమెరా, రెండు బ్యాక్?ప్యాక్స్ గమనిస్తే స్పష్టమైంది. అమెరికా అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ట్రంప్?పై రెండోసారి కాల్పులు జరగడం గమనార్హం. జులై 13న ట్రంప్ ఎన్నికల ప్రచారంలో ఉండగా ఆయనపై కాల్పులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో బుల్లెట్ ఆయన చెవి మీదుగా దూసుకెళ్లడంతో ఆయన చెవికి కూడా గాయమైంది. సరిగ్గా.. ట్రంప్ పై కాల్పులు జరిగిన 8 రోజుల తర్వాత జో బైడెన్ అధ్యక్ష రేసు నుంచి తప్పుకున్నారు. అమెరికా వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్ డెమొక్రటిక్ పార్టీ నుంచి అధ్యక్ష అభ్యర్థిగా బరిలో నిలిచారు. నవంబర్ 5, 2024న అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి.

### హైస్పీడ్ రైల్వే లైన్‌ను నిర్మించేందుకు రైల్వే బోర్డు ఆమోదముద్ర...

## అయ్యప్ప భక్తులకు శుభవార్త



**మన వార్త** అయ్యప్ప భక్తులకు శుభవార్త..! శబరిమలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం చెంగనూరు నుంచి పంపాబేస్ వరకు హైస్పీడ్ రైల్వే లైన్‌ను నిర్మించేందుకు రైల్వే బోర్డు ఆమోదముద్ర వేసింది. ఈ ఆర్థిక సంవత్సరంలోనే పనులను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాల భక్తులు కోటాయం, ఎర్నాకుళం లేదా చెంగనూరు వరకు రైళ్లలో వెళ్లి అక్కడి నుంచి ప్రైవేటు వాహనాలు/కేఎసఆర్టీసీ బస్సుల్లో పంపాబేసకు చేరుకునేవారు. ఈ ప్రాంతాల నుంచి రోడ్డు మార్గంలో పంపాకు దూరం 100 కిలోమీటర్లలోపే ఉన్నా.. ఘాట్ సెక్షన్ల కారణంగా కనీసం 4గంటల సమయం పడుతుంది. చెంగనూరు నుంచి పంపాకు రైల్వేలైన్ పూర్తయితే తెలుగు రాష్ట్రాల నుంచి నేరుగా పంపాబేస్ వరకు రైళ్లలో వెళ్లవచ్చు. కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర పడిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు. ఈ రూట్‌లో వందేభారత్ మోడల్ రైళ్లను నడుపుతామన్నారు. అయ్యప్ప భక్తులకు శుభవార్త. అయ్యప్ప భక్తులకు శుభవార్త..! శబరిమలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం చెంగనూరు నుంచి పంపాబేస్ వరకు హైస్పీడ్ రైల్వే లైన్‌ను నిర్మించేందుకు రైల్వే బోర్డు ఆమోదముద్ర వేసింది. ఈ ఆర్థిక సంవత్సరంలోనే పనులను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాల భక్తులు కోటాయం, ఎర్నాకుళం లేదా చెంగనూరు వరకు రైళ్లలో వెళ్లి అక్కడి నుంచి ప్రైవేటు వాహనాలు/కేఎసఆర్టీసీ బస్సుల్లో పంపాబేసకు చేరుకునేవారు. ఈ ప్రాంతాల నుంచి రోడ్డు మార్గంలో పంపాకు దూరం 100 కిలోమీటర్లలోపే ఉన్నా.. ఘాట్ సెక్షన్ల కారణంగా కనీసం 4గంటల సమయం పడుతుంది. చెంగనూరు నుంచి పంపాకు రైల్వేలైన్ పూర్తయితే తెలుగు రాష్ట్రాల నుంచి నేరుగా పంపాబేస్ వరకు రైళ్లలో వెళ్లవచ్చు. కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర పడిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు. ఈ రూట్‌లో వందేభారత్ మోడల్ రైళ్లను నడుపుతామన్నారు.

### ట్యాంక్‌బండ్ చుట్టుపక్క పరిసర ప్రాంతాల్లో


## భారీగా ట్రాఫిక్ జామ్..



**మన వార్త** ఒడికి చేరేందుకు పయనమయ్యారు. దీంతో సోమవారం ఉదయం నుంచి ట్యాంక్‌బండ్ చుట్టుపక్క పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. వివిధ ప్రాంతాల నుంచి నగరంలోకి వచ్చిన ప్రైవేటు, ఆర్టీసీ బస్సులకు శోభాయాత్రలు ఎదురవ్వడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. కిలో మీటర్ల మేర వాహనాలు ట్రాఫిక్లో చిక్కుకున్నాయి. ఉదయాన్నే ఆఫీసులకు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఖైరతాబాద్, లక్డీకాపూల్, అసెంబ్లీ, నాంపల్లి, అబిడ్స్, లిబర్టీ ఏరియాల్లో ట్రాఫిక్ జామ్తో వాహనాలు ఏమాత్రం ముందుకు కదలడం లేదు. ఆఫీసులకు వెళ్లే సమయం కావడంతో వాహనాలను ఓ క్రమంలో ముందుకు పంపేందుకు పోలీసులు అందుబాటులో లేకపోవడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తినట్లు సమాచారం. భద్రతాపరంగా పోలీస్ సిబ్బంది ఉన్నప్పటికీ హుస్సేన్ సాగర్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు పెద్దగా కనిపించడం లేదని సమాచారం.

### దుబాయ్‌లో వీసా కాలపరిమితి ముగిసిన వారికీ

## క్షమాభిక్ష స్కీమ్




**మన వార్త** దుబాయ్‌తో పాటు నార్తర్న్ ఎమిరేట్స్‌లో ఉంటూ వీసా కాలపరిమితి ముగిసిన భారతీయులంతా క్షమాభిక్ష స్కీమ్‌కు అప్లై చేసుకోవాలని అక్కడి కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా ఓ ప్రకటన జారీ చేసింది. ఈ క్షమాభిక్ష స్కీమ్ రెండు నెలల పాటు అమలులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ స్కీమ్‌కు అప్లై చేసుకోవాలనుకునేవారు కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా ఆఫీస్‌లోగానీ, బీఎల్ఎస్ కేంద్రాల్లో గానీ సంప్రదించాలని ఆఫీసర్లు సూచించారు. క్షమాభిక్షలో భాగంగా జారీ చేసే ఎమర్జెన్సీ సర్టిఫికెట్‌ను ఫ్రీగా జారీ చేయనున్నట్లు తెలిపారు. తమ రెసిడెన్స్ ప్రూఫ్‌ను రెగ్యులరైజ్ చేసుకునే వారంతా మినీ పాస్‌పోర్ట్ కోసం అప్లై చేసుకోవాలని, ఈసీ కోసం కాన్సులేట్‌లో అప్లికేషన్లు ఇవ్వాలని సూచించారు. ఇందుకోసం కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా, దుబాయ్ అవీర్ ఇమ్మిగ్రేషన్ సెంటర్, ఫెసిలిటేషన్ కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ ఫెసిలిటేషన్ కౌంటర్లు ఈ నెల 22న మొదలై రెండు నెలల పాటు అందుబాటులో ఉంటాయన్నారు. అప్లై చేసుకున్న వారందరికీ మరుసటి రోజే ఈసీలను జారీ చేయనున్నామన్నారు. గైడెన్స్ కోసం ఇండియన్ కమ్యూనిటీ అసోసియేషన్‌లోని కాంటాక్ట్ పాయింట్లను కూడా సంప్రదించవచ్చని ప్రకటనలో పేర్కొన్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

### రేషన్ కార్డులపై కాంగ్రెస్ సర్కార్ కీలక వ్యాఖ్యలు...




**మన వార్త** రేషన్ కార్డులు, హెల్త్ కార్డులపై తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. అక్టోబర్ లో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్, హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించింది. సెప్టెంబర్ 16న కేబినెట్ సబ్ కమిటీ భేటీ జరిగింది. అనంతరం మంత్రి ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కేబినెట్ సబ్ కమిటీ భేటీలో చర్చించిన విషయాలను మీడియాకు వెల్లడించారు. కొత్త రేషన్ కార్డు విధివిధానాలు రూపొందిస్తున్నామని చెప్పారు మంత్రి ఉత్తమ్. తెల్ల రేషన్ కార్డు అర్హులు ఎవరనేదానిపై వచ్చే భేటీలో నిర్ణయిస్తామన్నారు. ఇతర రాష్ట్రాల్లో రేషన్ కార్డులు ఎలా ఇస్తున్నారనేదానిపై అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డుల నిబంధనలు ఎలా ఉండాలని పార్టీలకు లేఖ రాశామన్నారు.. కొంత మంది ప్రజాప్రతినిధులు విలువైన సూచనలు చేశారు. వచ్చిన సూచనలన్నీ సమావేశంలో చర్చించామని తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు మంత్రి ఉత్తమ్. అందరికి ఆరు కిలోల బియ్యం ఉచితంగా ఇస్తామన్నారు. గత ప్రభుత్వం 49 వేల రేషన్ కార్డులు మాత్రమే ఇచ్చింది..అవి కూడా బై ఎలక్షన్ వచ్చిన నియోజకవర్గాల్లోనే రేషన్ కార్డులు ఇచ్చారు. బీఆర్ఎస్ రాష్ట్రమంతా ఏ నాడు రేషన్ కార్డులు ఇవ్వలేదు . మేం పారదర్శకంగా రేషన్ కార్డులు జారీ చేస్తాం. సెప్టెంబర్ 21 నమరోసారి కేబినెట్ సబ్ కమిటీ భేటీ ఉంటుంది. ఈ నెలాఖరులోగా కేబినెట్ కమిటి రిపోర్ట్ ఇస్తుంది. అక్టోబర్ లో అర్హులైన అందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తామని వెల్లడించారు మంత్రులు.

## భాగం నరసింహారావు పార్థివదేహానికినివాళులర్పించిన కొత్తగూడెం ఎమ్మెల్యే



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 16( మన వార్తా ప్రతినిధి )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కేటిపిఎస్ రిటైర్డ్ ఉద్యోగి భాగం నరసింహారావు అనారోగ్యంతో మృతి చెందారు. మృతి వార్త తెలుసుకున్న కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సోమవారం పాల్వంచ కాంట్రాక్టర్స్ కాలనీలోని నరసింహారావు స్వగృహంకి చేరుకొని పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబం సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కూనంనేని వెంట సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్రావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టు రాహుల్, రైతు సంఘం నాయకులు కోటి నాగేశ్వరరావు, లాల్ పాషా, వేములపల్లి శ్రీను, అమృత్తరావు తదితరులు నివాళి అర్పించారు.

## తెలంగాణలోని 1864 స్కూళ్లలో విద్యార్థులే లేరు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 16( మన వార్తా ప్రతినిధి)**
తెలంగాణలో కొన్ని పాఠశాలల్లో ఒక్క విద్యార్థి లేకపోవడం కలవరపరుస్తోంది. రాష్ట్రంలో 26,297 ప్రభుత్వ పాఠశాలల ఉండగా.. 1,864 స్కూళ్లలో ఒక్క విద్యార్థి కూడా లేనట్లు విద్యాశాఖ తాజా గణంకాలు స్పష్టం చేస్తున్నాయి.వంద మంది విద్యార్థులు దాటినవి కేవలం 5,367 స్కూళ్లు మాత్రమే ఉన్నాయి. 2023-24 విద్యా సంవత్సరంలో విద్యార్థులు లేని పాఠశాలలు 1,213గా ఉండగా.. తాజాగా ఆ సంఖ్య 1,864కి చేరడం ఆందోళకరం.

## టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణస్వీకారం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 16( మన వార్తా ప్రతినిధి )**
హైదరాబాద్ గాంధీభవన్లో ఆదివారం సాయంత్రం అట్టహాసంగా జరిగిన నూతన పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి అభినందించారు. బీసీ బిడ్డకు పీసీసీ అధ్యక్ష పదవి కట్టబెట్టినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పదవీ ప్రమాణ స్వీకారం తోపాటు బాధ్యతలు స్వీకరించిన పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు రాజేందర్ రావు హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీ సీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తామని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రతి ఇంటింటా అవగాహన కల్పిస్తామని రాజేందర్ రావ్ పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నియామకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## చిలుకనగర్ లో అంగరంగ వైభవంగా గణేశునికి పల్లకి సేవ



**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, సెప్టెంబర్ 17, (మనవార్త)**
ఉప్పల్ నియోజకవర్గం, చిల్కానగర్ డివిజన్,న్యూ రాంనగర్ కాలనీలోనీ శ్రీ సాయి యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన శ్రీ గణేష్ మహారాజ్ యొక్క పల్లకి సేవా కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డ, చిలుకనగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించార. అనంతరం వారు మాట్లాడుతూ చిలకనగర్ డివిజన్లో శ్రీ సాయి యూత్ అసోసియేషన్ వారు శ్రీ గణేష్ మహారాజ్ పల్లకి సే కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం అద్భుతంగా నిర్వహిస్తున్నారనీ కొనియాడారు, వీధి వీధినా గణేష్ మహారాజ్ యొక్క విగ్రహ ప్రతిమతో తిరుగుతూ భక్తులందరికీ దర్శన భాగ్యం కల్పిస్తూ డివిజన్లోనే ఎవరు చేయని విధంగా వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిన అసోసియేషన్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, నరసింహ చారి, రాము చారి, మోహన్ రావు, శ్రీకాంత్ గౌడ్, రుక్మారెడ్డి, వేణు, గోపాల్ రెడ్డి, రాము గౌడ్,శ్రీనివాస్ చారి,జైదు నవీన్, వినోద్ చారి, బాబు, రామాచారి, అనిల్ ఇంద్రపాల్, నర్సింగ్, టింకు, సైదులు, భాస్కర్ పంతులు,రామిరెడ్డి, పరశురాములు, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు కమిటీ నియామకం



**జహీరాబాద్, సెప్టెంబర్ 16 ( మన వార్త ప్రతినిది టి అశోక్ కుమార్):**
మాల మహానాడు సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు దీపక్ ఆకాశ్ అధ్యక్షతన అంబేద్కర్ భవన్ లో జరిగిన సమావేశంలో జహీరాబాద్ డివిజన్ మాల మహానాడు కమిటీని ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షులుగా బుర్డిపాడ్ దిలీప్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా వడ్డి ధన్ రాజ్, ఉపాధ్యక్షులుగా కల్బెమల్ శివకుమార్, కోశాధికారిగా శంషలపూర్ రజినీకాంత్, సలహాదారు లుగా గౌతం మొగులయ్య లను ఎన్నుకున్నారు. కమిటి నియామక పరిశీలకులుగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఎ మల్లేశం వ్యవహరించారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు దేవయ్య, అనంతయ్య, చందు మార్షల్ హైకోర్టు న్యాయవాది, డి శ్రీనివాస్, గాయకులు రాంచందర్ భీమ్ వంశీ, నర్సింలు రామతీర్థ్, దుశరథ్, రాములు హుగెల్లి, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ను సన్మానించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 16( మన వార్తా ప్రతినిధి )**
నూతన పీసీసీ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ కు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ నూతన అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను టీపీసీసీ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్సీని శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ పీసీసీ చీఫ్ గా బీసీ నాయకుడి నియామకంతో తెలంగాణ రాజకీయాల్లో పలు మార్పులు ఖాయమన్నారు. రాష్ట్రంలో బీసీలకు అవకాశాలు మెరుగవ్వాలని, పార్టీ కోసం కష్టపడిన వాళ్లకు పదవుల పంపిణీలో న్యాయం జరిగేలా చూడాలని కోరారు. పీసీసీ చీఫ్ గా బీసీ నాయకుడి నియామకానికి సహకరించిన కాంగ్రెస్ అధిష్టానానికి, అగ్రనేతలకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఇంచార్జ్ దీపదాస్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పీసీసీ చీఫ్ గా బీసీని నియమించడం రాష్ట్రంలో కొనసాగుతున్న సామాజిక మార్పును, కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఎజెండా అయిన సామాజిక న్యాయాన్ని ప్రతిబింభిస్తుందని ఆయన అన్నారు. పీసీసీ అధ్యక్షులుగా బీసీ నియామకంతో తెలంగాణలో అట్టడుగు వర్గాలకు, బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు పెరుగుతాయని ఆయన ఆశాభావం పెరిగిందన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నియోజకవర్గ ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 16( మన వార్తా ప్రతినిధి )**
కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామ టాకీస్ ఏరియా 30 వ వార్డు రామవరం, సి ఆర్ పి క్యాంప్,వనందస్స్ గడ్డ, ప్యూన్ బస్తి,లక్ష్మీదేవిపల్లి,విద్యానగర్, వార్డుల ఏరియాలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా వారితోపాటు సిపిఐ వార్డు కౌన్సిలర్స్ విజయ్, , సమాఖ్య, పిడుగు శ్రీనివాస్, మునిగడప వెంకన్న,భూక్యాశ్రీనివాస్, నా యకులు, దుర్గారాశి వెంకన్న,సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, నేరెళ్ల రమేష్, పుణెం శ్రీనివాస్, గౌస్,ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పోలేపల్లి పంచాయితీ లో రికార్డుల టాంపరింగ్



**-కొత్త సెక్రటరీ కి రెండు నెలలైనా రికార్డులు అప్పగించని పాత సెక్రటరీ...**
**-అనుమానం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి...**
**-ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోని అధికారులు...**


**మహబూబ్ నగర్.జిల్లా.జడ్చర్ల, సెప్టెంబర్ 16 (మన వార్త ప్రతినిధి ):**
జడ్చర్ల మండలం లోని పోలేపల్లి పంచాయితీ లో రికార్డులు పరింగ్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లాలోనే అత్యంత కీలకమైన ఈ పంచాయితీ లో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఆరోపించారు. ఈ ఉదంతం వివరాల్లోకి వెళ్తే, పోలేపల్లి పంచాయితీ సెక్రటరీ గా శివప్రసాద్ గత ప్రభుత్వ హయాంలో దాదాపు నాలుగున్నర ఏళ్ల పాటు పని చేశారు. ఆయన సెక్రటరీ గా కొనసాగిన కాలం లో పంచాయతీ లో కోట్లాది రూపాయల లావాదేవీలు జరిగాయి. వీటిలో అక్రమాలు చోటు చేసుకున్నాయనే ఆరోపణలు వచ్చాయి.ఈ విషయం గా లక్ష్మీ నారాయణ జిల్లా పంచాయతీ అధికారి ఫిర్యాదు చేసినా రికార్డుల అప్పగింతకు ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తాను కూడా.గచ్చబౌలి లోని రెడ్ స్టోన్ హోటల్ లో సోమవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన జడ్చర్ల కు చెందిన నర్సింగ్ విద్యార్థిని శృతి మృతిపై లోతుగా దర్యాప్తు చేయాలని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పోలీసు అధికారులను కోరారు. జడ్చర్ల కు చెందిన శృతి మృతిపై ఎమ్మెల్యే గచ్చిబౌలి పోలీసుల తో మాట్లాడి సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. శృతి మృతిపై ఆమె తల్లితండ్రులు అత్యాచారం, హత్య గా అనుమానిస్తున్న నేపథ్యంలో ఈ సంఘటన పై లోతుగా దర్యాప్తు చేసి శృతి కుటుంబానికి న్యాయం చేయాలని అనిరుధ్ రెడ్డి పోలీసు అధికారులను కోరారు.

## బాలగంగాధర్ తిలక్ ఆదర్శప్రాయుడు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 16. (మన వార్త ప్రతినిధి ) :**
బాలగంగాధర్ తిలక్ ఆదర్శప్రాయుడు అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్ నగర్ పట్టణ, కేంద్రంలోని అశోక్ టాకీస్ చౌరస్తా దగ్గర ఏర్పాటు చేసిన బాలగంగాధర్ తిలక్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడుతూ స్వరాజ్యం నా జన్మ హక్కు అని నినదించిన స్వాతంత్ర్య సమర యోధుడు అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు మద్ది యాదిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, చంద్రయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్, బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, లక్ష్మణ్ యాదవ్ మెట్టుకాడి శ్రీనివాస్, రామాంజనేయులు , పాండురంగం, అంజయ్య యాదవ్, ప్రశాంత్, లక్ష్మణ్ నాయక్, శ్రీనివాసులు, మనోహర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం, విద్యాదానం రెండు గొప్ప దానాలు ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 16. (మన వార్త ప్రతినిధి ) :**
రక్తదానం మరియు విద్యాదానం రెండు గొప్పదానాలని , వీటిని మించిన దానం మరొకటి లేదని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్ నగర్ టీం సోషల్ వర్కర్స్ వెల్ఫేర్ సొసైటీ" ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబి పండుగను పురస్కరించుకుని అల్మాస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఉచిత రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి, మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని, అత్యవసర సందర్భాలలో ఎంతో మంది ప్రాణాలను కాపాడేది ఈ రక్తమే అని, అలాగే విద్యాదానం చేస్తే ఎందరో జీవితాలను నిలబెట్టి, వారి భవిష్యత్తు కు బాటలు వేసినవారిమి అవుతామని ఆయన చెప్పారు. మంచి పనులు చేయడంలో మన మహబూబ్ నగర్ నెంబర్ వన్ కావాలని ఆయన ఆకాంక్షించారు. రక్తదానం లో పాల్గొన్న రక్తదాతలకు ప్రశంసాపత్రం అందించి అభినందించారు. నిర్వాహకులు ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించారు. అనంతరం రెడ్ క్రాస్ సభ్యులను, మరియు నిర్వాహకులకు మెమొంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ లయన్ నటరాజ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, మహమ్మద్ అజాజ్, ఫయాజ్, ఇబ్రహీం ఖాద్రి, మహమ్మద్ అబ్దుల్ రహీం, కాలేద్ నవీద్, మజర్ షహీద్, హమ్మద్ అల్తాఫ్, రెడ్ క్రాస్ బాబుల్ రెడ్డి, పీర్ మహమ్మద్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు




**శంకరపట్నం,సెప్టెంబర్ 16(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలంలోని కరీంపేట గ్రామంలో మజీద్ మౌలాన మహమ్మద్ సల్మాన్ రజా ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో సర్వమత శ్రేయస్సు కోసం ముస్లిం సోదరులు గ్రామంలో ర్యాలీ నిర్వహించగా వారికి హిందువులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఖాజాపాషా,మజీద్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ అజీమోద్దీన్,సర్దార్,చాంద్ పాషా,అఫ్జల్,జాకీర్,ఖాజా,జావీద్,సమేద్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యం నెరవేరాలంటే దృఢ సంకల్పం కావాలి



**-బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు**

**గంభీరావుపేటసెప్టెంబర్16మన వార్త ప్రతినిధి**

ఎవరైనా తమ లక్ష్యం నెరవేర్చుకోవాలంటే వారు దృఢ సంకల్పం తో ముందుకెళ్లాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు, శ్రీగాధ గ్రామానికి చెందిన వేముల కాశాగౌడ్ డాక్టరెట్ పొందిన సందర్బంగా గ్రామపంచాయతి ఆవరణలో సోమవారం రోజున సన్మాన సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన పర్శ హన్మాండ్లు ముందుగా కాశాగౌడ్ ను ఘనంగా సన్మానించారు, ఈ సందర్బంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ మారుమూల గ్రామం లోని మధ్యతరగతి రైతు కుటుంబం లో పుట్టిన కాశాగౌడ్ డాక్టరెట్ పొందడం గొప్పవిషయమన్నారు, సహకార సంఘాల పై తను చేసిన పరిశోధనలు రైతులకు ఎంతగానో ఉపయోగ పడుతాయని పర్శ హన్మాండ్లు అన్నారు, కష్టపడి పరిశోధనలు చేసి డాక్టరెట్ పొందిన కాశగౌడ్ కు పర్శ హన్మాండ్లు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు, విద్యార్థులు, యువకులు కాశాగౌడ్ ను ఆదర్శం గా తీసుకొని ముందుకెళ్లాలని పర్శ హన్మాండ్లు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కత్తుల బాబు, మాజీ ఉపసర్పంచ్ ఆకారపు కాశి నాయకులు బాలరాజు, యాద గౌడ్, వెంకటస్వామి, శ్రీనివాస్, కార్తిక్, గణేష్, ప్రశాంత్, సతీష్, రాజు, దేవరాజు, సురేష్, సంపత్, మల్లేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఒడితల రాజేశ్వర్ రావు జయంతి వేడుకలు



**కమలాపూర్ సెప్టెంబర్ 16 (మనవార్త ప్రతినిధి కళ్యాణ్ )**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ ఒడితెల రాజేశ్వరరావు 93వ జయంతి సందర్భంగా కమలాపూర్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్ రాజేశ్వర్ రావు విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా చరణ్ పటేల్ మాట్లాడుతు ఒడితెల రాజేశ్వర్ రావు హుజూరాబాద్ ప్రాంత అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశాడని గల్లీ నుండి ఢిల్లీ దాక ఆయన సేవలు ఉన్నాయని ఆయన అన్నారు. సర్పంచ్ నుండి ఎమ్మెల్యే గా, ఎమ్మెల్సీ, గా, ఎంపీ గా రాజ్య సభ సభ్యులు గా ఎదిగిన వ్యక్తి రాజేశ్వర్ రావు అని అన్నారు. హుజూరాబాద్ పట్టణ కేంద్రం లో ఒడితెల రాజేశ్వర్ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని చరణ్ పటేల్ తెలిపారు . ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దూడ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులకు ఘనంగా సన్మానం



**వేములవాడ సెప్టెంబర్ 16 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

వేములవాడ పట్టణంలోని పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టాపించిన వినాయకుడి మండపం వద్ద సోమవారం రోజున పట్టణ భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు కట్కూరి శ్రీనివాస్ కు పట్టణ ఆర్యవైశ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం మరియు అభ్యుదయ సంఘాలు ఆర్యవైశ్య పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి విగ్రహ దాతకు ఘనంగా సన్మానం



**వేములవాడ సెప్టెంబర్ 16 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

వేములవాడ పట్టణంలోని పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టాపించిన వినాయకుడి మండపం వద్ద సోమవారం రోజున విగ్రహ దాత బుస దశరథం పట్టణ ఆర్యవైశ్య సంఘం మరియు అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం మరియు అభ్యుదయ సంఘాలు మరియు పుర ప్రముఖులు పాల్గొనడం జరిగింది.

## వినాయక నవరాత్రుల భాగంగా ఎన్ రంగారావు అండ్ కంపెనీ వారిచే సైకిల్ అగర్బత్తి స్పాన్సర్



**వేములవాడ సెప్టెంబర్ 16 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

వినాయక నవరాత్రుల్లో భాగంగా సోమవారం రోజున చివరి రోజున కనుక ఎన్ రంగారావు అండ్ కంపెనీ సైకిల్ అగర్బత్తి వారు స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ అగర్బత్తి సుమారు 24 గంటలు వెలిగే జంబు అగర్బత్తి అది కృత డీలర్ అయిన లక్ష్మీనారాయణ ట్రేడర్స్ వేములవాడ వారి ద్వారా మంటప హనుమాన్ దేవాలయం వద్ద ఆర్యవైశ్య సంఘ ప్రముఖులచే వెలిగించబడింది ఇట్టి కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం మహాసభ సభ్యులు చాలామంది పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మన వార్త ప్రతినిధికి ఘనంగా సన్మానం



**వేములవాడ సెప్టెంబర్ 16 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

వేములవాడ పట్టణ ఆర్యవైశ్య ఆధ్వర్యంలో ప్రతి స్థాపించిన వినాయకుడి మండపం వద్ద పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మన వార్త రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ దెబ్బేటి ప్రవీణ్ కి పట్టణ ఆర్యవైశ్యులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్యులు మాట్లాడుతూ వినాయకుడి వద్ద జరిగే పూజ కార్యక్రమాలను 9 రోజులు కవర్ చేసినందుకు పట్టణ ఆర్యవైశ్యులు మరియు అభ్యుదయ సంఘాలు పుర ప్రముఖులు అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం మరియు అభ్యుదయ సంఘాలు పట్టణ ఆర్యవైశ్య పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తినిపట్టివేత....




**గంభీరావుపేటసెప్టెంబర్ 16మన వార్త ప్రతినిధి**

పోలీస్ స్టేషన్ నందు డ్యూటీలో ఉండగా నమ్మదగిన సమాధారం మేరకు ఒక వ్యక్తి జగదాంబ తండా గ్రామా శివారు లోని పెద్దమ్మ స్టేజ్ వద్దకు 18:00 గంటల నుండి 19:00 గంటల మద్యలో గంజాయి అమ్మడానికి వస్తున్నారని సమాచారం రాగ ఒక వ్యక్తి జగదాంబ తండా గ్రామా శివారు లోని పేద్దమ్మ స్టేజ్ వద్దకు అమ్ముటకు వస్తున్నదని, తెలియగా నేను,మా పోలీస్ స్టేషన్ సిబ్బందితో యుక్తంగా బయల్దేరి, జగదాంబ తండా గ్రామా శివారు లోని పెద్దమ్మ స్టిజ్ వద్దకు అందాదా సాయంత్రం 18:30 గంటలకు చేరుకోగా అక్కడ ఒక వ్యక్తి అనుమానాస్పదంగా ఉండి, మా పోలీసు వాహనాన్ని చూడగానే అక్కడి నుండి పారిపోవటానికి ప్రయత్నించగా వెంటనే మేమ అతన్ని వెంబడించి పట్టుకొని పంచుల సమక్షంలో విచారించగా, అతను గంజాయి అమ్మడానికి ఇక్కడికి వచ్చినాను అని తెలుపగ, గంజాయి ఎక్కడున్నది అని అడుగగా అతను ప్రక్కన చెట్ల పొదల్లో నుండి ఒక బ్లాక్ కలర్ పాలిథిన్ కవర్ ను తీసి ఇందులో గంజాయి ఉన్నదని చెప్పినాడు.బ్లాక్ కలర్ కవర్ ని తీసి చూడగా అందులో గంజాయు ఉంది. తూకం వేసి చూడగా అది 45 గ్రాముల బరువు ఉన్నది. వాటికి స్వాదినపర్చుకొని. నిందితుడు గాజుల వెంకటేష్ ని, గంజాయిని పోలీసు స్టేషన్ కి తరలించనినది.

## గంగమ్మ ఒడికి చేరిన జీవిఆర్ కరాటే గణపయ్య



**హైద్రాబాద్, సెప్టెంబర్ 16, మన వార్త**

జివిఆర్ కరాటే అకాడమీలో తొమ్మిది నవరాత్రులు గణేష్ ఉత్సవాలు జరుపుకొని ఘనంగా ఆటపాటలతో, కరాటే విన్యాసాలతో సోమవారం జీవిఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి ఎస్ గోపాల్ రెడ్డి,అకాడమీ విద్యార్థులతో కలిసి ట్యాంక్ బండ్ మీద ఏర్పాటు చేసిన గణేశుని నిమజ్జనం మండపం లో, కరాటే అకాడమీ ఎకొ ఫ్రెండ్లీ గణేశుని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ బ్లాక్ బెల్ట్స్ అమృత రెడ్డి,గణ సంతోషిణిరెడ్డి, మహేందర్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల స్మారక స్మృతి చిహ్నం లు ఏర్పాటు చేయాలి..



**-యంసిపిఐ(యు)తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి వినతి..**

**మేడిపల్లి, సెప్టెంబర్ 16, మన వార్త**

తెలంగాణ ఆవిర్భావం తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా జరుగుతున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ కార్యక్రమం ముగింపు సెప్టెంబర్ 17 ను ప్రజా పాలనా దినంగా జరుపుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించటం, ఈ ప్రజా పాలన అంటే పార్టీలు పిరాయింపులు చేసుకొని వీది రౌడీలులాగా తన్నుకొని కోటానుకోట్ల రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ,ప్రాంతీయ,కుల తత్వాలను రెచ్చగొట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పాలన ప్రజా పాలనా అనుపించుకోదని అలాంటి చర్యలకు పాల్పడితే ప్రోత్సహిస్తే ప్రజా ప్రతినిదులు అయితే వారి సభ్యత్వాలు రద్దు చేయాలని అపుడు మాత్రమే ప్రజా పాలన అనే పేరుకు సార్థకత ఏర్పడుతుంది అని యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఒక వైపు తుపాను వరద బాధితులు,మరో వైపు అధిక ధరలు,నిరుద్యోగం.ఓంకార్ అంత్యక్రియలు జరిగిన నర్సంపేట స్టేడియానికి ఓంకార్ పేరు పెట్టాలని,కామ్రేడ్స్ బీంరెడ్డి నరసింహ రెడ్డి - ఓంకార్ స్మారకార్థం హైదరాబాద్ లో 5 ఎకరాల స్థలం,సూర్యాపేటలో 2 ఎకరాలు, నర్సంపేటలో 2 ఎకరాలు ప్రభుత్వం కెటాయింటం ద్వారా ప్రజా ప్రతినిధులుగా నిస్వార్థ ప్రజా నాయకులుగా బి యన్ ఓంకార్ లను తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవం సందర్భంగా ఈ ప్రజా పాలన అనే పేరుకు గౌరవం దక్కుతుంది అని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని యంసిపిఐయు తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వం నకు విజ్ఞప్తి చేసింది.

## సత్తుపల్లిలో ఘనంగా గణపయ్య నిమర్జనం వేడుకలు



**సత్తుపల్లి,సెప్టెంబర్ 16(మన వార్త ప్రతినిధి )**

సత్తుపల్లి శివాలయంలో వినాయకుని నిమర్జనం భారీ ఎత్తుగా జరిగిన కొల్లి నాగేశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు బుషి వర్ధన్ బొల్లి నరసింహ, పుత్తూరు రామకృష్ణ కార్యకర్తలు నిమ్మగణంలో పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్లు పట్టివేత..

**జమ్మికుంట, సెప్టెంబర్ 16( మన వార్త ప్రతినిధి):**
అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ రవి తెలిపారు. సిఐ వివరాల ప్రకారం పోలిస్ సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా కోరపల్లి వద్ద రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని విచారించగా ట్రాక్టర్లకు ఇసుక తరలించడనికి ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లి, మునిగల ప్రశాంత్ పోతిరెడ్డిపల్లి.,తాళ్లపల్లి నవీన్ పోతిరెడ్డిపల్లి చెందిన డ్రైవర్, ఓనర్లు పై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

# గంగమ్మ ఒడికి చేరిన గణనాథుడు



**జమ్మికుంట, సెప్టెంబర్ 16( మన వార్త ప్రతినిధి):**
ఉపొంగిన ఉత్సాహం తరలివచ్చిన భక్తజనం ప్రశాంత వాతావరణంలో నిమజ్జనాలు కొనసాగాయి. జమ్మికుంట లో వినాయక నిమర్జన ఉత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని నాయిని చెరువు వద్ద నిమర్జన గాట్ ను మున్సిపల్ శాఖ అధ్వర్యంలో సర్వాంగ సుందరంగా భారీ లైట్లతో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. వినాయక నవరాత్రులను పురస్కరించుకుని గణనాథునలను భక్తులు యువత జమ్మికుంట లో వాడవాడ న నెలకొల్పి తొమ్మిదిరోజులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తారు. నవరాత్రుల అనంతరం మండపాల నుంచి గణనాథులను సంప్రదాయ దుస్తులతో డప్పు చప్పుళ్ళు మేళతాళాలతో మహిళలు,యువత నృత్యాలు చేస్తూ గణపతి బప్పా మోరియా, జై బోలో గణేష్ మహారాజ్ కి జై అంటూ గణపతి నామస్మరణతో భారీగా శోభాయాత్ర శోభాయమానంగా గాంధీ చౌరస్తా మీదుగా నిమజ్జన గట్ నాయిని చెరువు వద్దకు తరలి వెళ్ళి గంగమ్మ ఒడికి చేర్చారు. క్రేన్ తో మున్సిపల్ సిబ్బంది సహాయంతో వినాయక విగ్రహాలను నిమర్జనం చేశారు. నిమర్జనాన్ని మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఏ సిపి శ్రీనివాస్ జీ,తహసీల్దార్ రమేష్ బాబు, సీఐ రవి,మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్,సహకార సంఘం అధ్యక్షులు సంపత్ పర్యవేక్షించారు.



# దేవర సినిమాపై అంచనాలు పైపైకి

## భారీ అంచనాలతో అభిమానుల ఎదురుచూపులు



సోషల్ మీడియా లో ఇప్పుడు ఎక్కడ చూసిన యంగ్ టైగర్ ఎన్టీఆర్ లేటెస్ట్ చిత్రం 'దేవర' గురించే చర్చలు నడుస్తున్నాయి. ఎన్టీఆర్ నుండి దాదాపుగా 6 ఏళ్ళ తర్వాత వస్తున్న సోలో చిత్రం కావడంతో ఈ చిత్రం అభిమానులు మాత్రమే కాకుండా, ప్రేక్షకులు కూడా భారీ అంచనాలతో ఎదురు చూస్తున్నారు. ఆ అంచనాలకు తగ్గట్టుగానే ఈ సినిమాలోని పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. మొదటి రెండు పాటలకు మంచి రెస్పాన్స్ రాగా, మూడవ పాటకు డివైడ్ టాక్ వచ్చింది. ఈ పాట సినిమా కథకు కూడా అడ్డంగా ఉన్నట్టుగా అనిపించడంతో సినిమా నుండి తొలగించినట్టు టాక్ వినిపిస్తుంది. అసలే మూవీ రన్ టైం 3 గంటలు దాటేసింది. ఇలాంటి పాటలు సినిమాకి స్పీడ్ బ్రేకర్స్ లాగా నిలుస్తాయే తప్పు, కంటెంట్ కి ఏమాత్రం కూడా ఉపయోగపడదు. ఇది ఇలా ఉండగా ఈ చిత్రానికి సంబంధించిన థియేట్రికల్ ట్రైలర్ ఫ్యాన్స్, ఆడియన్స్ కి అంతగా నచ్చలేదు. రొటీన్ సబ్జెక్టు లాగానే ఉంది కానీ, కొత్తగా ఏమి లేదని ట్రైలర్ చూస్తుంటే అర్థం అవుతుంది. 'దేవర' అనే ఊరి పెద్ద ఉంటాడు. అతనికి నమ్మకస్తుడిగా సైఫ్ అలీ ఖాన్ ఉంటాడు, అతను దేవర ని వెన్నుపోటు పొడిచి ఊరి పెద్ద అవుతాడు, దేవర కొడుకు అతని మీద పగ తీర్చుకుంటాడు. దేవర ట్రైలర్ ని చూస్తే ఎవరికైనా ఇదే అర్థం అవుతుంది. కానీ స్టోరీ అది కాదట. అందరూ అనుకుంటున్నట్టుగా ఈ చిత్రం లో ఎన్టీఆర్ డ్యూయల్ రోల్ కాదు, ట్రిపుల్ రోల్ చేసాడు అని టాక్. 'దేవర' మరియు 'వరా' కవలపిల్లలు. వీళ్లిద్దరికీ తండ్రి పాత్ర పోషించింది కూడా జూనియర్ ఎన్టీఆర్ నే అట. వీళ్ళ ముగ్గురికి సంబంధించిన కథ ప్రారంభం నుండి ఎండింగ్ వరకు ఒక మిస్టరీ థ్రిల్లర్ లాగా తీర్చి దిద్దాడట డైరెక్టర్ కొరటాల శివ. ఆడియన్స్ కి ట్విస్టుల మీద ట్విస్టులు, మైండ్ బ్లాక్ అయ్యేంత పని అవుతుందట. ముఖ్యంగా యాక్షన్ సన్నివేశాలు రోమాలు నిక్కపొడుచుకునేలా చేస్తాయట. ఎన్టీఆర్ కెరీర్ లోనే ది బెస్ట్ యాక్షన్ సన్నివేశాలు అని అంటున్నారు సెన్సార్ సభ్యులు. ట్రైలర్ లో చూపించిన అమాయకమైన ఎన్టీఆర్ క్యారక్టర్ ఇచ్చే ట్విస్టులు ఫ్యాన్స్ ని సీట్స్ లో కూర్చోనివ్వదట. బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ విషయంలో కూడా మ్యూజిక్ డైరెక్టర్ అనిరుద్ తన విశ్వరూపం చూపించాడానే చెప్పాలి. ట్రైలర్ లో అనిరుద్ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ చూసి ఇంత నీరసంగా ఇచ్చాడేంటి అని అందరూ బాధపడ్డారు. కానీ సినిమాలో మాత్రం ఇప్పటి వరకు ఎన్నడూ వినని మ్యూజిక్ అనుభూతిని అందించాడట. ఈ చిత్రం 3%ణ% వెర్షన్ లో విడుదల అవ్వడం లేదు కానీ, ఐమాక్స్ వెర్షన్ లో మాత్రం విడుదల అవుతుంది. ఇప్పటికే ఐమాక్స్ కంటెంట్ మొత్తం ఓవర్సీస్ కి డెలివర్ చేసేసారట మేకర్స్. చూడాలి మరి ఇంతటి అంచనాలను ఏర్పాటు చేసుకున్న ఈ చిత్రం ఆ అంచనాలను అందుకుంటుందా లేదా అనేది.

## బాలల గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పురోహితులు

# రతన్ శర్మకు ఘన సన్మానం...




**జమ్మికుంట, సెప్టెంబర్ 16( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట లో బాలల గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద పురోహితుల రతన్ శర్మకు కమిటీ బాలల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీ వారు సుమారు గత 25 సంవత్సరాల క్రితం బాలల గణపతి ఉత్సవ కమిటీ ఏర్పడిందని, అప్పటి నుండి కూడా పురోహితులు రతన్ శర్మ ఆధ్వర్యంలోనే గణపయ్యకు పూజలు నిర్వహిస్తున్నామని అన్నారు. పురోహితులు రతన్ శర్మకు కమిటీ వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేవూరి వసంత్ శర్మ, పబ్బకి రాజగోపాల్, గర్రెపల్లి వెంకన్న, దొంతుల జగదీశ్వర్, శివనాధుని కిషన్,వొల్లాల సతీష్, అనంతుల రాజు, లక్ష్మీనారాయణ చారి, ఎల్లయ్య, రాము,నవీన్ , ఋషి,సాగర్, సంతోష్, రాకేష్,అనిల్, ఉపేందర్,సన్నీ, బన్నీ,రాజు, సతీష్,వరుణ్ మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గణపయ్య నిమర్జన వేడుకలు...



**జమ్మికుంట, సెప్టెంబర్ 16( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట లో బాలల గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక నిమర్జన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు .వినాయక నవరాత్రులను పురస్కరించుకుని గణపయ్యను నెలకొల్పి తొమ్మిదిరోజులు అత్యంత భక్తి శ్రద్ధలతో పురోహితులు రేవూరి రతన్ శర్మ ఆధ్వర్యంలో పూజలు ఘనంగా నిర్వహించారు. నవరాత్రుల అనంతరం మండపాల నుంచి గణనాథులను సంప్రదాయ దుస్తులతో డప్పు చప్పుళ్ళు మేళతాళాలతో మహిళలు, యువత నృత్యాలు చేసన్తూ గణపతి బప్పా మోరియా, జై బోలో గణేష్ మహారాజ్ కి జై అంటూ గణపతి నామస్మరణతో భారీగా శోభాయాత్ర శోభాయమానంగా గాంధీ చౌరస్తా మీదుగా నిమజ్జన గట్ నాయిని చెరువు వద్దకు తరలి వెళ్ళి గంగమ్మ ఒడికి చేర్చారు. క్రేన్ తో మున్సిపల్ సిబ్బంది సహాయంతో వినాయక విగ్రహాలను నిమర్జనం చేశారు. ఈ కార్యక్రమంలో రేవూరి వసంత్ శర్మ, పబ్బకి రాజగోపాల్, గర్రెపల్లి వెంకన్న, దొంతుల జగదీశ్వర్, శివనాధుని కిషన్,వొల్లాల సతీష్, అనంతుల రాజు, లక్ష్మీనారాయణ చారి, ఎల్లయ్య, రాము,నవీన్ , ఋషి,సాగర్, సంతోష్, రాకేష్,అనిల్, ఉపేందర్,సన్నీ, బన్నీ,రాజు, సతీష్,వరుణ్ మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బాలల గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కు ఘన సన్మానం



**జమ్మికుంట, సెప్టెంబర్ 16( మన వార్త ప్రతినిధి):**
శ్రీ బాలల గణపతి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపయ్యను దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వరరావు దంపతులు. జమ్మికుంట లో శ్రీ బాలల గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపయ్యను నెలకొల్పి వినాయక నవరాత్రులను పురస్కరించుకుని తొమ్మిదిరోజులు అత్యంత భక్తి శ్రద్ధలతో పురోహితులు రేవూరి రతన్ శర్మ ఆధ్వర్యంలో పూజలు ఘనంగా నిర్వహించారు. చివరి రోజున మున్సిపల్ చైర్మన్ దంపతులు గణపయ్య ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణపయ్య ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ: సంతోషాలతో ఉండాలని పూజలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వరరావుకు శ్రీ బాలల గణపతి కమిటీ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రేవూరి వసంత్ శర్మ, పబ్బకి రాజగోపాల్, గర్రెపల్లి వెంకన్న, దొంతుల జగదీశ్వర్, శివనాధుని కిషన్,వొల్లాల సతీష్, అనంతుల రాజు, లక్ష్మీనారాయణ చారి, ఎల్లయ్య, రాము,నవీన్ , ఋషి,సాగర్, సంతోష్, రాకేష్,అనిల్, ఉపేందర్,సన్నీ, బన్నీ,రాజు, సతీష్,వరుణ్ మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గణనాథుని సేవలో కౌన్సిలర్ శ్రీపతి నరేష్...



**జమ్మికుంట, సెప్టెంబర్ 16( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణంలో గణపతి నవరాత్రుల సందర్భంగా పట్టణంలోని గణపయ్య మండపాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన కౌన్సిలర్ శ్రీపతి నరేష్ దంపతులు. శ్రీ బాలల గణపతి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపయ్యను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ బాలల గణపతి కమిటీ కౌన్సిలర్ శ్రీపతి నరేష్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రేవూరి వసంత్ శర్మ, పబ్బకి రాజగోపాల్, గర్రెపల్లి వెంకన్న, దొంతుల జగదీశ్వర్, శివనాధుని కిషన్,వొల్లాల సతీష్, అనంతుల రాజు, లక్ష్మీనారాయణ చారి, ఎల్లయ్య, రాము,నవీన్ , ఋషి,సాగర్, సంతోష్, రాకేష్,అనిల్, ఉపేందర్,సన్నీ, బన్నీ,రాజు, సతీష్,వరుణ్ మరియు కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.